జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 11 సెప్టెంబర్ 2025 పేజీలు : 14




6 లో..

## ఈనెల 15 న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రాక



## బుద్ధవనం సందర్శించిన పల్నాడు జిల్లా కలెక్టర్,ఎస్పీ


2 లో..

తెలంగాణ టూరిజం నాగార్జునసాగర్ లో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన బుద్ధవనాన్ని బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు,సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ కంచి శ్రీనివాస రావు సందర్శించారు.నాగార్జున సాగర్ సందర్శనలో భాగంగా సాగర్ ప్రధాన డ్యాముసు సందర్శించిన అనంతరం బుద్ధవనం చేరుకొని బుద్ధ చరితవనంలోని బుద్ధ పాదాల వద్ద పుష్పాంజలి ఘటించారు

## పనుల్లో ఇంకా వేగం పెంచాలి

- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి
- రాష్ట్రంలోనే ఆదర్శంగా నల్గొండ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్
- స్కూల్ నిర్మాణం ఉండాలి

మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి




**నల్గొండ సెప్టెంబర్ 10(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను బుధవారం నాడు రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. పనుల పురోగతిపై ఆరా తీశారు. 25 ఎకరాల్లో అధునాతన హంగులతో, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తున్నామని మంత్రి అన్నారు. అందులో 1లక్ష 10వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అకడమిక్, అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్స్ నాలుగు బ్లాకులుగా నిర్మిస్తున్నా మని అన్నారు. దీంతో పాటు స్టాఫ్ క్వార్టర్స్, డైనింగ్ హాల్, ఇతర నిర్మాణ పుట్టింగ్స్ పనులు సమాం తరంగా జరిగేలా చూసుకుంటూ పనుల్లో ఇంకా వేగం పెంచాలనీ నిర్మాణ సంస్థను ఆదేశించారు. ఎంతో మంది పేద విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి నాణ్యమైన విద్య అందించేందుకు ఈ రెసిడెన్షియల్...మిగతా 2లో

## చిట్యాల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



2 లో..



## సాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను మూసివేసిన అధికారులు

పేజీ 2లో

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

### నివాళులర్పించిన మంత్రి కోమటిరెడ్డి

**నల్గొండ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ పోరాట యోధురాలు, వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నల్గొండ పట్టణంలోని సాగర్ రోడ్ లో గల రజక భవనం ఎదుట చాకలి ఐలమ్మ విగ్రహానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్,సట్టు శంకర్, పలువురు రజక సంఘం నేతలు పాల్గొన్నారు.



## ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో 5కె రెడ్ రన్ మారథాన్



12 లో..

# చిట్యాల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద వీలైనంత ఎక్కువ మందికి సహాయం అందించేలా మండలాధికారులు కృషి చేయాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**





**చిట్యాల సెప్టెంబర్10(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద వీలైనంత ఎక్కువ మందికి సహాయం అందించేలా మండలాధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా, చిట్యాల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద వచ్చిన దరఖాస్తులు, పిఓబి భూములకు సంబంధించిన కేసులను పరిశీలించారు. మండలంలో అన్ని గ్రామాల వారిగా ఏప్రిల్ 2017 నుండి మరణించిన వారి వివరాలను తెప్పించుకుని అందులో నుండి కుటుంబ పెద్ద మగ లేదా ఆడ ఎవరు చనిపోయిన అలాంటి వారి వివరాలు సేకరించి సంబంధిత కుటుంబ సభ్యుల సహకారంతో మరణ ధ్రువీకరణ పత్రము, ఆధార్, ఇతర ధృపత్రాలను జత చేసి జాతీయ కుటుంబ ప్రయోజనం పథకం కింద లబ్ధి పొందేందుకు దరఖాస్తులను పంపించాలని అన్నారు. ఒకేసారి చనిపోయిన పెద్ద ఇంటి కుటుంబానికి 20వేల రూపాయలు ఆర్థిక సాయం వస్తున్నందున ఎక్కువ మందికి సహాయం అందించేలా మండలాధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పక్కనే ఉన్న నల్గొండ ఆర్ డి ఓ అశోక్ రెడ్డి తో మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తులు వచ్చినట్లు పరిశీలించి ఆన్ లైన్ ద్వారా పంపించాలని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ పిఓపి కేసులు, ఇతర భూములకు సంబంధించిన కేసులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణ, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టుకు స్వల్పంగా తగ్గిన వరద ప్రవాహం

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)**

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు స్వల్పంగా వరద నీరు,తగ్గడంతో ప్రాజెక్ట్ అధికారులు బుధవారము ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను మూసివేశారు,ఎగువనున్న శ్రీశైలం ప్రాజెక్టు జలవిద్యుత్ కేంద్రాల ద్వారా నీటి విడుదల కొనసాగుతుంది,ఈ నేపథ్యంలో సాగర్ ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 55,163 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది,సాగర్ ప్రాజెక్టు ప్రధాన జలవిద్యుత్,కుడి,ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల కొనసాగుతున్నాయి. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులుకాగా ప్రస్తుత నీటిమట్టం 589.20,అడుగులుగా ఉన్నది.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 309.6546, టీఎంసీల నీరు ఉంది.కుడి కాల్వ ద్వారా 9,700, క్యూసెక్కులు,ఎడమ కాల్వ ద్వారా 9,349,క్యూసెక్కులు,మెయిన్ పవర్ హౌస్ ద్వారా 33,414, క్యూసెక్కులు ఎస్ఎల్‌బీసీ ద్వారా 2400,క్యూసెక్కులు వరద కాలువ ద్వారా 300 క్యూసెక్కులు, నీటి విడుదల కొనసాగు తుంది,ప్రాజెక్ట్ నుంచి పూర్తిస్థాయి నీటి విడుదల 55,163 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవు తుంది.

# బుద్ధవనం సందర్శించిన పల్నాడు జిల్లా కలెక్టర్,ఎస్పీ

**బుద్ధవనం సందర్శన ఒక అద్భుతమైన అనుభూతిని కల్పించింది**

**పల్నాడు జిల్లా కలెక్టర్**





**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి**

తెలంగాణ టూరిజం నాగార్జునసాగర్ లో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన బుద్ధవనాన్ని బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు,సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ కంచి శ్రీనివాస రావు సందర్శించారు.నాగార్జున సాగర్ సందర్శనలో భాగంగా సాగర్ ప్రధాన డ్యామును సందర్శించిన అనంతరం బుద్ధవనం చేరుకొని బుద్ధ చరితవనంలోని బుద్ధ పాదాల వద్ద పుష్పాంజలి ఘటించారు బుద్ధవనం మహాస్థూపం లోని సమావేశ మందిరంలో బుద్ధవనం ప్రాజెక్టుకు సంబంధించిన వీడియోని వీక్షించారు. అనంతరం మహా స్తూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతిని వెలిగించారు వీరికి బుద్ధవనం ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర పంచశీల కండువాలతో సత్కరించి బుద్ధవనం విశేషాలను వివరించారు.అనంతరం వారు మాట్లాడు తూ బుద్ధవనం సందర్శన గొప్ప అద్భుతమైన అనుభూతిని అందించిందని అన్నారు.దమ్మ ఆశయాన్ని బుద్ధ వనంలో కనిపించేలా ఇక్కడి నిర్మాణాలు ఉన్నాయ న్నారు,బుద్ధ వనంలోని మహాస్తూప నిర్మానం భారతీయ ఇంజనీర్ల నైపుణ్యానికి అద్దం పడుతుందన్నారు.ప్రతి ఒక్కరూ జీవితంలో బుద్ధవనం ఒక్కసారి అయినా సందర్శించాల్సిన ప్రదేశం అని అన్నారు.వీరితోపాటు ఆర్డీవో మురళీకృష్ణ, అగ్రికల్చరల్ జాయింట్ డైరెక్టర్ జగ్గారావు, స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# పనుల్లో ఇంకా వేగం పెంచాలి

**యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి**

**రాష్ట్రంలోనే ఆదర్శంగా నల్గొండ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం ఉండాలి**

**మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

**నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను ఆకస్మికంగా పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

(మొదటి పేజీ తరువాయి)





స్కూల్ దోహదపడనుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్మాణం జరగాలన్నారు. ఒకటో బ్లాక్ మొదటి స్లాబ్ అక్టోబర్ చివరి నాటికంటే ముందే పూర్తయ్యేలా పనిచేయాలని, రాష్ట్రంలోనే నల్గొండ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం ఆదర్శంగా ఉండాలని, అందుకు అనుగుణంగా అధికారులు, వర్క్ ఏజెన్సీ మనసుపెట్టి పనిచేయాలని మంత్రి సూచించారు. 9నెలల నిర్ణీత గడువులోగా నిర్మాణ పనులు పూర్తి చేయాలనీ మంత్రి స్పష్టం చేశారు.



# మంత్రి ఉత్తమ్ సహకారంతో వేగంగా అబివృద్ధి పనులు



**పాలకవీడు, సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి)**

:పాలకవీడు మండలంలోని శూన్యపహాడ్ గ్రామంలోమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ఎస్డీఫ్ నిధుల నుంచి మంజూరైన 5 లక్షల రూపాయల సీసీ ,డ్రెయిన్,రోడ్డు పనులకు బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రమావత్ నీమా నాయక్ స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఇట్టి పనులకు సహకరి ంచిన మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు,మాజీ ఎంపీపీ గోపాల్ నాయక్,మాజీ జడ్పీటీసీ బుజ్జి మోతీలాల్ నాయక్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భీక్య మాజీ ఉప సర్పంచ్ శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షులు కేశ్య నాయక్, ఉప అధ్యక్షులు అబ్రహం, సీనియర్ నాయకులు గొల్య ,నంద ,బొడ్యస్వామి ,రతన్ సింగ్ మీట్య,చందర్ సింగ్,శ్రీను,శత్రు కేస్య,అర్జున్,నవీన్,ధ స్వ ,దేవ సైదా చిట్టిబాబు, హుస్సేన్,తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనులు వేగవంతం చేయాలి.



ఆలేరు, సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి): గోదాంల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆలేరు మార్కెట్ ఛైర్పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. ఆలేరు వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్మాణంలో ఉన్న నూతన గోదాముల పనులను బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ గోదాములను అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలి. పనులు త్వరితగతిన పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలి అని కాంట్రాక్టర్కి సూచించారు. మార్కెట్ యార్డ్లో ఆధునిక సౌకర్యాలను ఏర్పాటు చేయడం ద్వారా రైతులు తమ పంటను సురక్షితంగా నిల్వచేసుకునే వీలుంటుంది. రైతుల ప్రయోజనమే మా ప్రాధాన్యం. ఈ గోదాములు పూర్తయిన తర్వాత రైతులకు మరింత సౌకర్యం కలుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, సంబంధిత ఇంజినీర్లు, అధికారులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి చెక్కులు పంపిణీ

నార్కట్ పల్లి, సెప్టెంబర్ 10( ప్రజా జ్యోతి ): ముఖ్యమంత్రి సహాయ నిధి ( ఎల్ వో సి ) ద్వారా మంజూరైన రెండు లక్షల 50 వేల రూపాయల చెక్కును మండల కేంద్రంలోని ఏపీ. లింగోటం గ్రామానికి చెందిన షేక్ నన్నుబి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులో నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న వారికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో చెరువుగట్టు మాజీ ధర్మకర్త గడ్డం పశుపతి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎల్ ఓ సిచెక్కులనుఅందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చేరుకు నాగరాజు, నియోజకవర్గ యువ నాయకుడు కొరివి శివరాం, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బైరెడ్డి గోపాల్ రెడ్డి, తండు సైదులు, ఒరుగంటి శివకుమార్, పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

### -ట్యాంకు బండ్ పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి...

### -ఘనంగా చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి వేడుకలు

**హుజూర్ నగర్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)**

భూమికోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన దీర వనిత వీరనారి చాకలి ఐలమ్మ, ఆమె పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయకం అని పట్టణ రజక సంఘం లాండ్రీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఇందిరాల నరసింహారావు, ఇందిరాల రాంబాబు,అలవాల ఉపేందర్ అన్నారు.బుధవారం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద ఐలమ్మ చిత్ర పటానికి సంఘం సభ్యులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న ఐలమ్మ స్ఫూర్తిని త్యాగాన్ని మరిచారని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఐలమ్మ వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం ఆనందదాయకంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్,అంజి,( శీనివాస్, నరసింహారావు, పిచ్చయ్య, నరసింహ రావు,సైదులు, కోటయ్య,బ్రహ్మం, సాయిబాబా, తిరపయ్య, నరేష్, పాల్గొన్నారు.



# రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి):**

తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ ను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు రజక సంఘం నాయకులు పేర్కొన్నారు. బుధవారం ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ఎదురుగా ఉన్న ఆమె విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు రజక సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ పాత్ర మరువలేనిదని భూమికోసం, భుక్తి కోసం పేద,బడుగు బలహీన వర్గాల కోసం దొరలపై, పెతందార్లపై ఆమె రాజీలేని పోరాటం చేశారని ఆమె సేవలను కొనియాడారు. నేటి తరం ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని ఆమె ఆశయల సాధన కోసం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం గౌరవ అధ్యక్షులు. సట్టు నాగేశ్వరరావు, పిల్లుట్ల కృష్ణయ్య,సట్టు ఎల్లయ్య, నాగేంద్ర, లింగయ్య, సింహాచలం, రాంబాబు, సతీష్, సురేష్,గోపాలకృష్ణ, వెంకన్న, వీరయ్య, కోటి తదితరులు పాల్గొన్నారు.




# ర్యాంపు ప్రాజెక్ట్ తో యువతకు స్వయం ఉపాధి ప్రోత్సాహం

**యువజనుల ఉత్పత్తులను ప్రదర్శిస్తున్న జిల్లా మేనేజర్**

**ఆలేరు, సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి):**

ర్యాంపు ప్రాజెక్టు ద్వారా యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఈడీసీ మేనేజర్ కుమ్మరి కుంట్ల రంజిత్ కుమార్ అన్నారు. బుధవారం ఆలేరు మండలం గోలనుకొండ గ్రామంలో ర్యాంపు ప్రాజెక్ట్ లో భాగంగా జిల్లా పరిశ్రమ కేంద్రం ఆధ్వర్యంలో పీఎంఈజీపీ పథకం ద్వారా లబ్ధిదారులు ఉత్పత్తి చేసిన ఉత్పత్తులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకుని వ్యాపారం ప్రారంభించిన ప్రతి ఒక్కరు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఆర్థికంగా బలపడాలి అని సూచించారు. ఈ సందర్భంగా ఆయన,



అసిస్టెంట్ మేనేజర్ మహేష్, కార్తీక్ లు కలిసి కావ్య వెంకట నర్సింహారెడ్డి స్థాపించిన ఇండస్ట్రీస్ యూనిట్ ను సందర్శించి, తయారీ విధానాన్ని పరిశీలించారు. తయారుచేసిన సహజ ఉత్పత్తులు మల్టీ మిల్లెట్ పౌడర్, మిరపపొడి, పసుపు తదితర వస్తువులను ఐ ఆర్ ఆర్ బ్రాండ్, లేబులతో మార్కెట్లో అమ్మకాలు చేస్తున్నారని తెలిపారు. డిజిటల్ విక్రయాలలో భాగంగా అమెజాన్ వంటి ఆన్లైన్ ప్లాట్ ఫార్మ్ ద్వారా దేశం మొత్తం సరుకులు పంపిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి పరిశ్రమల ద్వారా స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు ర్యాంపు ప్రాజెక్ట్ ద్వారా మహిళలు, నిరుద్యోగులు ప్రభుత్వ సహాయ పథకాలను ఉపయోగించుకుని పరిశ్రమలు, వ్యాపారాలు స్థాపించి ఆర్థికంగా బలోపేతం కావాలని ఈడీసీ అధికారులు సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.

## ఇజ్రాయిల్ ఆర్థిక మంత్రి పర్యటన నిరసిస్తూ సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలో నిరసన

ఆలేరు, సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి): దేశంలో ఇజ్రాయిల్ ఆర్థిక మంత్రి బెజాలేల్ స్మోట్రిక్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో బుధవారం ఆలేరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట భారీ నిరసన చేపట్టారు. ఇజ్రాయిల్ ఆర్థిక మంత్రి గో బ్యాక్, ఆలస్తీన ప్రజలపై దాడులను ఆపాలని, అమెరికా ఇజ్రాయిల్ దురాక్రమణ ఖండించాలంటూ నినాదాలు చేశారు. సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ మాట్లాడుతూ పాలస్తీనా ప్రజలపై అమెరికా అండతో ఇజ్రాయిల్ చేస్తున్న దమనకాండకు సమానంగా, భారత్లో మోడీ ప్రభుత్వం ఆదివాసీలను, మావోయిస్టులను ఆపరేషన్ కగార్ పేరుతో హత్య చేస్తోంది. ఇజ్రాయిల్ మంత్రిని భారత్ పర్యటనకు ఆహ్వానించడం మానవతా వ్యతిరేక చర్య అని పేర్కొన్నారు.భారత ప్రభుత్వం పాలస్తీనా ప్రజల పక్షాన స్పష్టమైన వైఖరి ప్రకటించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు మామిడాల సోమయ్య, జిల్లా అధ్యక్షుడు కళ్లెపు అడివయ్య, నాయకులు చీర బోయిన రాజయ్య, గడ్డం మంకయ్య, మామిడాల బాల మల్లేష్, ఇక్కిరి సహదేవ్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు పద్మ సుదర్శన్, గడ్డం నాగరాజు, కట్ట సమరసింహారెడ్డి, మారుజోడు సిద్దేశ్వర్, చిరబోయిన కొమురయ్య, పంజాల మురళి, ఇక్కిరి బీరయ్య, కుర్రి సత్యనారాయణ, వంగాల నరసింహారెడ్డి, ఆర్.ఉదయ్, కళ్లెపు చంద్రయ్య, వడ్లకొండ సాయి, మారుజోడు నరసింహులు, కురిమిళ్ళ బాబు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తితో మహిళలు ముందుండాలి:ఐలీ చంద్రకళ, మోరిగాడి స్వరూప

**ఆలేరు, సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి):**



నైజాం నవాబులకు పోరు సలిపిన చాకలి ఐలమ్మ 45వ వర్ధంతి పురస్కరించుకొని బుధవారం ఆలేరు పట్టణం కాటమయ్య నగర్ లో ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మహిళా సంఘం నాయకులు ఐలీ చంద్రకళ, మోరిగాడి స్వరూప మాట్లాడుతూ చాకలి ఐలమ్మ స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి. విద్య, ఉద్యోగ అవకాశాల్లో పురుషులతో సమానంగా పోటీ పడాలి అని పిలుపునిచ్చారు. రజాకారుల, దొరల దమనానికి వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ పోరాటం మహిళా ఉద్యమానికి నాంది. నేటికీ మహిళలపై దాడులు ఆగడం లేదు. ప్రభుత్వం మహిళలకు హామీ ఇచ్చిన రెండు వేల ఐదు వందల పెన్షన్‌ను వెంటనే దసరా కానుకగా ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోరిగాడి అనిత, మంజుల, ఘనగాని భాగ్యమ్మ, మోరిగాడి అంజమ్మ, రాజ బోయిన భాగ్య, సువర్ణ, నీరడి ప్రమీల, మోరిగాడి పాపమ్మ, బేతి పద్మ, కడివేరూ లక్ష్మీ, నాగజ్యోతి, గట్టు బాలమణి, ఎలగందుల పద్మ, మోరీగాడి లక్ష్మి, రచ్చ వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలి




**హుజూర్ నగర్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)**

ఈనెల 14 న జరుగు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలనీ సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా రైతు సంఘం కార్యదర్శి కంబాల శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పట్టణ సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌన్సిల్ సమావేశం లో వారు మాట్లాడుతూ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా హుజూర్ నగర్ పట్టణం లో ర్యాలీ, అమరులకు నివాళులు అర్పిస్తామన్నారు. దోపిడి,దురాహంకార, అసమానత్వాన్ని రూపుమాపేందుకు సాయిధ పోరాట యోధుల ప్రాణాల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమించాలని కోరారు.ప్రతి ఒక్కరూ తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో నాయకులు సోమ గాని కృష్ణ, జడ వెంకన్న, దొంత గాని సత్యనారాయణ,ఇందిరాల వెంకటేశ్వర్లు,యల్లావుల రమేష్, జడ శ్రీనివాస్,యల్లావుల ఉమా, చేన్న గాని సైదులు, చక్రాల స్టాలిన్, చక్రాల వెంకన్న, గుండా రమేష్, కృష్ణారెడ్డి,స్వామి, ప్రసాద్, మల్లయ్య,రమణ తదితరులు పాల్గొన్నారు.

# లింగరాజు మృతి బాధాకరం ... వెంకటరెడ్డి.

**నడిగూడెం, సెప్టెంబర్ 10, ప్రజా జ్యోతి:**

నడిగూడెం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండు పెద లింగరాజు మృతి అత్యంత బాధాకరమని, కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పందిరి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం నడిగూడెం లో జరిగిన లింగరాజు దిశదినకర్మలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ లింగరాజు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దున్నా శ్రీనివాస్,గడ్డం మల్లేష్ యాదవ్, బాణాల నాగరాజ్, పల్లపు శీను, కాసాని శివలింగం ,దున్నా లింగయ్య, పాతకోట్ల రాము, వల్లెపు శ్రీను,గుండు విజయరామారావు, రణబోతు శ్రీనివాస్ రెడ్డి, ఎలక రామిరెడ్డి, శ్రీరాముల శ్రీనివాస్, షేక్ రియాజ్, కాసాని శివకృష్ణ,గుండు పాపయ్య,గుంజ మురళి,నక్కాపుల్లయ్య, బిఆర్ఎస్ నాయకులు అనంతల మహేష్ గౌడ్, బొల్లం శ్రీనివాస్,దాసరి శ్రీను,మేకల గంగరాజు, మేకల వీరబాబు,సిపిఎం నాయకులు బెల్లంకొండ సత్యనారాయణ, అనంతుల కృష్ణయ్య,మామిడి వీరబాబు,టిడిపి నాయకులు గుండు నాగేశ్వరరావు, పల్లపు నాగేశ్వరరావు, దేవరంగుల వీరన్న, బంధువులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులున్నారు.



# గొలనుకొండ గ్రామ కుమ్మర సంఘం ఎన్నికలు ఏకగ్రీవం



**ఆలేరు, సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి)**

:ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో బుధవారం గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్, కో-కన్వీనర్ జివికపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరై నూతన గ్రామశాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షునిగా కట్కూరి బాలస్వామి, ఉపాధ్యక్షుడిగా కట్కూరి రాములు, ప్రధాన కార్యదర్శిగా కట్కూరి ఆంజనేయులు, కోశాధికారిగా కట్కూరి శివకుమార్ ఎన్నికయ్యారు. మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్ మాట్లాడుతూ మన కుమ్మరి సంఘం కేవలం ఒక సంస్థ కాదు, ఇది మన గౌరవం, మన ఐక్యత, మన భవిష్యత్తు. మన పూర్వీకులు మట్టి చక్రం మీద చెమటోడ్చి కుటుంబాలను నిలబెట్టారు. వారు అందించిన వృత్తి జీవనాధారం మాత్రమే కాకుండా మన సంస్కృతికి ప్రతీక. కాలం మారినా మన విలువలు, ఐక్యత మాత్రం ఎప్పటికీ మారకూడదు. సంఘం బలపడాలంటే ఒక్కొక్కరం కాకుండా అందరం కలసి నడవాలి అని పిలుపునిచ్చారు. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంగాధరి సత్తయ్య, గంగాధరి పరమేశ్వర్, నిడిగొండ ఆంజనేయులు, గంగాధరి కిరణ్ కుమార్, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ



**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ,ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రజక సంఘం అధ్యక్షులు బూష రాజులకృష్ణయ్య అన్నారు,బుధవారం భూపోరాట ఉద్యమ నాయకురాలు చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భంగా నాగార్జునసాగర్ పట్టణ రజక సంఘం అధ్యక్షులు కృష్ణయ్య వర్ధంతి వేడుకలు నిర్వహించారు,ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం పట్టణ అధ్యక్షులు కృష్ణయ్య మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు,భూమి కోసం,భుక్తి కోసం,విముక్తి కోసం పోరాడిన వీరనారి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత అని పేర్కొన్నారు,తెలంగాణ తెగువకు చిరునామాగా నిలిచిన వీర వనిత,మహిళా లోకానికి స్ఫూర్థి ప్రధాత అన్ని వర్గాల ప్రజలకు ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచింది, వరంగల్ జిల్లా పాలకుర్తికి చెందిన చాకలి ఐలమ్మ అలియాస్ చిట్యాల ఐలమ్మ దొరల పెత్తనాన్ని ఎదిరించి,రజాకార్లను తరిమికొట్టి వీరవనితగా పేరు తెచ్చుకుంది.తొలి భూపోరాటానికి నాంది పలికి,దొరలపై విజయం సాధించింది.ఆమె చరిత్ర ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెంది,ప్రజా పోరాటాలను స్ఫూర్తిగా నిలిచింది,ఈ కార్యక్రమానికి సాగర్ రజక సంఘం నాయకులు సిహెచ్ విజయ, జంగయ్య,వెంకన్న,వుర శ్రీనివాస్, వెంకటేశ్వర్లు ,దుర్గయ్య,వేణు,రాము,రమేష్ జి,పగడాల నాగరాజు,మంద రఘువీర్ బిన్నీ,చంద్రమౌళి నాయక్,వల్లపు రెడ్డి,ఎల్లయ్య యాదవ్,అలిపిరి శీను. తదితరులు ఉన్నారు.

# ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలి

నాంపల్లి, సెప్టెంబర్,10(ప్రజా జ్యోతి):చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఎం నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో చాకలి ఐలమ్మ 40 వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, అందుగుల రాములు,జర్నలిస్టు ఫోరం అధ్యక్షుడు గాలెంక గురుపాదం, గడ్డం వెంకటేశ్వర్లు శ్రీను, పెరుమాండ్ల రాంబాబు, యాదగిరి సైదులు తదితరులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి: ఆలేరు లో ఘన నివాళులు



**ఆలేరు, సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి):**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆలేరు పట్టణంలోని ఐలమ్మ విగ్రహం వద్ద బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయనపుట్ట మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ. తన పంట పొలాలను కాపాడుకునేందుకు విస్నూర్ దొర గూండాలకు ఎదురొడ్డి, కొడవలి చేతబట్టి సివంగిలా తిరగబడిన ఆమె పోరాటమే రైతాంగ సాయుధ పోరాటానికి నాంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య, గ్రంథాలయం మాజీ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, మాజీ ఆర్టీఏ మెంబర్ పంతం కృష్ణ, మాజీ కౌన్సిలర్ బేతి రాములు, మార్కెట్ మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, మూర్తల రమణారెడ్డి, గట్టు రాజు, చిమ్మి శివమల్లు, ఎండి గఫూర్, ఎండి ఫయాజ్, కాసుల శశి ప్రీతం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ శంకరనంద అన్నపూర్ణ పాదయాత్ర బృందానికి వంట సరుకులు అందజేత

చిట్యాల సెప్టెంబర్ 10(ప్రజాజ్యోతి ప్రతినిధి): మహారాష్ట్ర పాండురంగాపురం నుండి విజయవాడ కనకదుర్గ ఆలయం వరకు వెయ్యి కిలోమీటర్ల పాదయాత్ర చేస్తున్న శ్రీ శ్రీ శంకరనందా అన్నపూర్ణ ఆశ్రమం పాదయాత్ర బృందం చిట్యాలకు చేరుకొన్న సందర్బంగా



వారికీ బీజేపీ సీనియర్ నాయకులు, తెలంగాణ మలిదశ ఉద్యమ నేత కూనూరు సంజయ్ దాస్ గౌడ్ వంట సరుకులను అందజేశారు. సనాతన ధర్మం కోసం ధర్మ రక్షణ కోసం పాదయాత్ర చేస్తున్న పాదయాత్ర బృందాన్ని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్, ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్, కందాటి చంద్రా రెడ్డి, విష్ణు మరియు పాదయాత్ర బృందం సభ్యులు విన్ను సహాబ్, శ్రీరామ్, పూతబాయ్, సత్య భామ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులకు ఘనంగా సత్కార్యం



ఆలేరు, సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి):మండల పరిధిలో ఉపాధ్యాయులకు పురస్కారాలు బుధవారం ఆలేరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి సమాజంలో అత్యంత గౌరవప్రదమైనది. ఉపాధ్యాయులు విద్యార్థులను తమ సొంత పిల్లలలా చూసుకొని చదువు నేర్పుతున్నారు. వారి కృషి వల్లే విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారు. ఉపాధ్యాయులందరికీ హృదయపూర్వక శు భాకాంక్షలు అని తెలిపారు.మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయునికి పురస్కారం ఒక ప్రత్యేక గుర్తింపు. ఉపాధ్యాయుల కష్టాన్ని గుర్తించడానికి ఇలాంటి పురస్కారాలు ఎంతో ప్రోత్సాహం కలిగిస్తాయి అని పేర్కొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించాలి

**-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి. బ్రహ్మం**

**హుజూర్ నగర్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)**

ప్రజా సమస్యలను పాలకులు వెంటనే పరిష్కరించాలని లేకుంటే ప్రజా పోరాటాలను ఉదృతం చేస్తామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి. బ్రహ్మం మండల కార్యదర్శి పోసనబోయిన.హుస్సేన్ అన్నారు. బుధవారం బూరగడ్డ మాసారం గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో వరద నీరు ఇండ్లలో చేరి గ్రామస్తులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. ఎంతోమంది నిరుపేదలు ఇండ్లు లేక ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారని,ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హులైన





పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల సభ్యులు మేగడ. రాములు ఆవుల. సైదులు చందాల.బిక్షం సిపిఎం నాయకులు పొదిల్ల.నరసింహారావు సోమయ్య శ్రీను పుల్లయ్య లక్ష్మయ్య సైదమ్మ నాగమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 10, (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతివేడుకలను కొండమల్లేపల్లి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రజక సహకార సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నేతలు, ఐలమ్మ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మఅని,హక్కుల కోసం కొట్లాడే వారికి వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని,ఐలమ్మ చరిత్ర నేటితరం మహిళలకు దిక్సూచి అని,ఆమెను గుర్తు చేస్తూ వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు



ఊట్కూరి వేమన్ రెడ్డి,పీఏపల్లి మాజీ వైస్ ఎంపీపీఅర్వపల్లి సరిత నర్సింహా, గిరిజన సంఘం మండల అధ్యక్షుడు రామావత్ లాలు నాయక్,మాజీ ఎంపీటీసీ జగన్,మాల్ మార్కెట్ డైరెక్టర్ కె. వెంకటేష్,అందుగులలింగయ్య,బిజెపి మం డల అధ్యక్షుడు భూతరాజు భరత్ కుమార్,శాలివాహన సంఘం నాయకులు ఎరుకొండ రాము, వరికుప్పల శ్రీను,వస్కుల శ్రీను,రజక సంఘం అధ్యక్షులు భూతరాజు సైదులు,గౌరవఅధ్యక్షులు భూతరాజు సత్తయ్య స్వామి, ఉపాధ్యక్షులు భూతరాజు దాసు, ప్రధాన కార్యదర్శి భూతరాజు రాజు,భూతరాజు యాదయ్య,శ్రీను, సైదులు,ఆంజనేయులు,నరసింహ,అంజన్ కుమార్,సైదులు,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై మొండు వైఖరి చూపెడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

**రైతులకు యూరియా అందించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది**

**వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి**

**కౌలు రైతులను గుర్తించి కౌలు రైతులకే నష్టపరిహారం చెల్లించాలి**

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘ ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ**

**కోదాడ టౌన్,సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి):**

రైతులపై మొండు వైఖరి చూపెడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘ ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ అన్నారు. బుధవారం బొల్లు ప్రసాద్ నివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మనదేశంలో 1040 మిలియన్ల హెక్టార్ల భూమికి 300 20 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరమవుతాయి వీటిని కేంద్ర పాలకులు ఉత్పత్తి చేయటానికి సంబంధిత చర్యలు తీసుకోకపోగా ఇతర దేశాల నుండి 70, 80% దిగుమతి చేసుకొని రైతులకు అందించాలి అన్న ఆలోచన కొనసాగిస్తున్నారు. ఇది ఆచరణలో రైతులకు అవసరమైన ఎరువులు అందకపోగా యూరియా కొరత విపరీతంగా పెరిగిపోయింది సబ్సిడీలు కూడా ఎరువులపై ఇవ్వటానికి కేంద్ర పాలకుల సిద్ధంగా లేరు అని అన్నారు. ఉన్న సబ్సిడీలను కూడా ఎత్తివేశారు దేశ వ్యవసాయం కు అవసరమైన ఎరువుల ఉత్పత్తికి నికరమైన చర్యలు భవిష్యత్తులో తీసుకోవడం ద్వారానే దేశ రైతాంగానికి అవసరమైన ఎరువులను సరఫరా చేయగలగటానికి నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్ చేస్తుంది. ఈ సీజన్ లో కూడా యూరియా నా నానో యూరియా నా



అందుబాటులోకి తీసుకురావటానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నికరమైన చర్యలు తీసుకోవాలి అని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్ చేస్తుంది. ముందస్తు చూపుతో రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని బాగు చేసుకోగలిగి ఉత్పత్తి చేసుకోగలిగితే ఈ పరిస్థితి ఎదురయ్యేది కాదు, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మీద చేస్తున్నటువంటి ఒత్తిడిని మరింత తీవ్రతరం చేసి కేంద్రం నుంచి రాబట్టుకోవాల్సిన పూర్తిస్థాయి కోటాను పొందటానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలను ఉదృతం చేయాలి అని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్ చేస్తాం అని అన్నారు. వ్యవసాయ అధికారులపై ప్రభుత్వ అధికారులపై ఎక్కడికక్కడ రైతులు అందరూ కలిసి ఒత్తిడి తీసుకురావడం ద్వారా యూరియాను పొందటానికి సిద్ధం కావాలని కూడా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కోరింది. కౌలు రైతులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారికి పంట నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కవులు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘ ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్, మాతంగి ప్రసాద్, కమతం కుటుంబరావు, కమతం సైదయ్య, ఎర్ర సురేష్, కొల్లు శ్రీనివాసరావు, కనకాల పూర్ణయ్య, బొమ్మకంటి లక్ష్మీనరసు, గోనెల నాగభూషణం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# నాటిన ప్రతి మొక్కను కాపాడుకోవాలి

**మొక్కలు నాటడంతో పాటు, వాటిని సంరక్షించాలి**

**మొక్కలు నాటడంతోపాటు, ఫ్యాక్టరీలో పనిచేసే సిబ్బంది, బయట వ్యక్తులు భద్రతను దృష్టిలో ఉంచుకోవాలి**

**తప్పనిసరిగా పారిశ్రామిక భద్రతకు సంబంధించిన నియమ, నిబంధనలను పాటించాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**





**చిట్యాల సెప్టెంబర్ 10(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

మొక్కలు నాటడంతో పాటు, వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. బుధవారం నల్గొండ జిల్లా, చిట్యాల మండలం పెదకాపర్తి వద్ద ఉన్న హెటిరో కంపెనీ అనుబంధ సంస్థ "దశమి లాబ్స్ ఫార్మా" కంపెనీలో వనమహోత్సవం కింద మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటుతారని అయితే వాటిని సంరక్షించకపోవడం వల్ల అవి ఎండిపోతాయని, అలా కాకుండా నాటిన ప్రతి మొక్కను కాపాడాలని, అందుకు నిరంతరం మొక్కలకు నీరందించాలని అవసరమైతే డ్రిప్ సౌకర్యం ద్వారా నిరందించాలని, లేదా ట్యాంకర్ ద్వారా నీరు పోయాలని సూచించారు. దశమి ఫార్మాస్యూటికల్ ల్యాబ్ ఆవరణ బాగుందని, పర్యావరణాన్ని కాపాడడానికి చేస్తున్న కృషిని ఆమె అభినందించారు. మొక్కలు నాటడంతోపాటు, ఫ్యాక్టరీలో పనిచేసే సిబ్బంది, బయట వ్యక్తులు భద్రతను దృష్టిలో ఉంచుకోవాలని, తప్పనిసరిగా పారిశ్రామిక భద్రతకు సంబంధించిన నియమ, నిబంధనలను పాటించాలని చెప్పారు. అవసరమైతే కంపెనీలో అందుబాటులో ఉన్న స్థలంలో మియావాకి తరహాలో చిట్టడవులు అభివృద్ధి చేయాలని సూచించారు. భవిష్యత్తులో నల్గొండ లాంటి ప్రాంతానికి ఇలాంటివి ఎంతగానో అవసరం అవుతాయని, ఇందుకు ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి, దశమి సంస్థ ప్రతినిధులు, కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ వెంకన్న ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మొక్కలను నాటారు.

# ఈనెల 15 న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రాక

**రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నల్గొండ లోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ నాల్గవ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న దృష్ట్యా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి జిల్లా కలెక్టర్ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయాన్ని సందర్శించి స్నాతకోత్సవ వేదికను పరిశీలణ**

**నల్గొండ సెప్టెంబర్ 10(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

: ఈనెల 15న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నల్గొండ లోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ నాల్గవ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న దృష్ట్యా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. బుధవారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయాన్ని సందర్శించి రాష్ట్ర గవర్నర్ పాల్గొననున్న స్నాతకోత్సవ వేదికను పరిశీలించారు. అనంతరం ఆర్ట్స్ కాలేజీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ రాక సందర్భంగా ఆయా శాఖల అధికారులు వారి బాధ్యతలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని చెప్పారు. గవర్నర్ రాకను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా అధికారులతో ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి ఏర్పాట్లు, ఇతర అంశాలను అందులో పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. 15 న ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను, మెడికల్ టీం, 108,104, ప్రత్యేక డాక్టర్ల బృందం ఏర్పాటు చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, అలాగే డయాస్ ఇతర ఏర్పాట్లు ఆర్ అండ్ బి అధికారులు చూడాలని, తాగునీరు, శానిటేషన్, ఫాగింగ్ వంటివి చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ రాక సందర్భంగా ముందు నుండే ఎం జి యూనివర్సిటీ లో పూర్తిస్థాయిలో భద్రత ఏర్పాటు చేస్తామని, తనిఖీలు ఉంటాయని, గుర్తింపు కార్డులు ఉన్నవారిని మాత్రమే ఆ రోజు లోపలికి అనుమతించడం జరుగుతుందని, గేటు వద్ద తనిఖీ కోసం



యూనివర్సిటీ తరఫున నలుగురు బృందం సభ్యులు ఏర్పాటు చేయాలని వైస్ ఛాన్స్ లను కోరారు. మేరకు ఉదయం 11 గంటలకు రాష్ట్ర గవర్నర్ వస్తారని, తర్వాత కాన్వకేషన్ లో పాల్గొంటారని, ఈ సందర్భంగా 22 మంది పి హెచ్ డి సాధించిన విద్యార్థులు, 57 మంది గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులకు మెడల్స్ ప్రధానం ఉంటుందని, అనంతరం గవర్నర్ ప్రసంగం ఉంటాయని, ఒంటిగంటకు కార్యక్రమాల అనంతరం గవర్నర్ తిరిగి వెళ్తారని,రాష్ట్ర గవర్నర్ కార్యక్రమాలను సవ్యంగా నిర్వహించేందుకు గాను యూనివర్సిటీలో సుమారు 12 కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం జి యూనివర్సిటీ రిజిస్ట్రార్ అల్వాల రవి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ,జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ బి పాల్గొన్నారు.

## మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ

గుండాల సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి): తొలి భూ పోరాటానికి నాంది పలికిన విప్లవ నిప్పుకనిక చాకలి ఐలమ్మ అని రజక సంఘం మండల అధ్యక్షుడు కొడపర్తి భాస్కర్ అన్నారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి గుండాల మండల కేంద్రంలోని దేవతల బండ వద్ద రజక సంఘం మండల అధ్యక్షుడు కొడపర్తి భాస్కర్ ఆధ్వర్యములో ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.. భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ పోరాటస్ఫూర్తిని చాటిన వీరవనిత చాకలి ఐలమ్మ అని గుర్తు చేశారు. బహుజన చైతన్యానికి మహిళా ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన గొప్ప వ్యక్తి ఐలమ్మ ఈ కార్యక్రమంలో సిసి బ్యాంకు డైరెక్టర్ సింగారం ఉప్పలయ్య, మరిపడిగ మాజీ ఎంపిటిసి సింగారం సునీత, తెలంగాణ రజక సంఘం రాష్ట్ర మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ సూరీగల రమేష్,రజక సంఘం మండల నాయకులు వట్టిపల్లి సోమరాజు,కొడపర్తి శేఖర్ నాగరాజు, సింగారం రమేష్, కొడపర్తి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినిగా ఇందిరాల జ్యోతి

**హుజూర్ నగర్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)**



మండల పరిధిలోని లింగగిరి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు ఇందిరాల జ్యోతి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినిగా ఎంపిక అయింది. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ జిల్లా విద్యాధికారి అశోక్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రుల సహకారానికి ప్రతిఫలంగా లభించిందన్నారు.ఈ అవార్డు రావడం పట్ల మండల విద్యాశాఖ అధికారి సైదా నాయక్, లింగగిరి కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ పెనుగొండ శ్రీనివాస్, హెచ్ఎం గాయం ధనలక్ష్మి, ఉపాధ్యాయులు నజీమా అంజుమ్,బి. చందు హర్షం వ్యక్తం చేశారు.

## చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా రజక సంఘం నివాళులు



ఆలేరు, సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి) :తెలంగాణ సాయుధ పోరాటంలో దొరలకు, రజాకార్లకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం పోరాటం చేసిన విప్లవ నారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఆలేరు పట్టణంలో రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు వడ్డేమాన్ బాలరాజు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం. రజక వృత్తిదారులు కూడా ఐలమ్మ స్ఫూర్తితో హక్కుల సాధన కోసం ఉద్యమించాలి అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రజకబుద్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ ప్రస్తావిస్తూవృత్తిదారులకు సబ్సిడీలతో బ్యాంకు రుణాలు ఇవ్వాలని,ఆలేరులో అసంపూర్తిగా ఉన్న ధోబీ ఘాట్ నిర్మాణం పూర్తి చేయాలని, లాండ్రీ షాపులకు ఇచ్చిన రెండు వందల యాభై రూపాయల కరెంటు బిల్లు మాఫీను మళ్లీ అమలు చేసి బాకీలు ప్రభుత్వం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేటి నరసింహ, నమిలే అయోధ్య, ఆలేటి ఎల్లేందర్, వడ్డేమాన్ విప్లవ్, ఆలేటి మల్లేష్, రమేష్, నాగరాజు తదితరులు.

# ప్రతి ఒక్కరు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలి

## -కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి




హుజూర్ నగర్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)

ప్రతి ఒక్కరు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి అన్నారు. పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం లో భాగంగా బుధవారం పట్టణం లోనీ తెలంగాణ మైనారిటీ బాలికల కళాశాల నందు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో కోదాడ డివిజన్ డి.ఎస్.పి శ్రీదర్ రెడ్డి, సిఐ చరమంద రాజు, ఎస్ ఐ మోహన్ బాబు పాల్గొని మాట్లాడారు.చదువు చాలా విలువైనది ప్రపంచ మంత చదువు అనే విజ్ఞానంతో వెలుగొందుతుంది అన్నారు. మనకు విజ్ఞానాన్ని, తెలివిని పాఠశాల నేర్పిస్తుంది.బాగా చదివి ప్రయోజకులు కావాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని లక్ష్యం కోసం నిరంతరం కృషి చేయాలని అన్నారు. సమాజంలో ఎన్నో రుగ్మతలు ఉన్నాయి వాటి నిర్మూలనకు చదువు మార్గం అన్నారు. ప్రావీణ్యం ఉన్న అంశంలో కృషి చేయాలి, ఆటలు ఆడాలి, శారీరకంగా దృఢంగా ఉండాలి అని కోరారు. భేటీ బచావో - భేటీ పడావో నినాదంతో బాలికల అభ్యున్నతికి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. బాల్య వివాహాలు చేయవద్దు అని కోరారు. విద్యార్థులు చిన్నచిన్న సమస్యలకు ఒత్తిడికి లోనై, ఆకర్షణలకు లోనై బంగారు జీవితాన్ని భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దు ఆత్మహత్య లాంటివి చేసుకోవద్దు అని కోరారు. చెడు అలవాట్లకు లోను కావద్దు మంచి పుస్తకాలను మంచి స్నేహితులను ఏర్పాటు చేసుకోవాలి, కష్టపడి చదివి తల్లిదండ్రులకు చదువు చెప్పిన గురువులకు పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. ఏ రకంగా నైనా వేధింపులు జరుగుతున్న తెలిసినవాళ్లు బంధువులు ఎవరైనా చెడు బుద్ధితో శరీరాన్ని తాకుతున్నట్లు గ్రహించిన వెంటనే తల్లిదండ్రులకు లేదా గురువులకు తెలియజేయాలి, ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలి అని అన్నారు. ప్రస్తుత సమాజంలో సైబర్ మోసాలు మాదకద్రవ్యాలు అతిపెద్ద సమస్యగా ఉన్నాయని వీటిపై విద్యార్థులు ఫ్రంట్ వారియర్స్ లాగా పనిచేసే పెద్దలకు అవగాహన కల్పించాలని సూచించారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే వాటికి ప్రభావితం కావొద్దు అని ఇంటర్నెట్ నుంచి జ్ఞాన సముపార్జనకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రెహానా, ఉపాధ్యాయులు శైలజ,నస్రీన్,స్వప్న, దివ్య,పుష్ప,కళ్యాణి పావని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులు





చిట్యాల సెప్టెంబర్ 10(ప్రజాజ్యోతి ప్రతినిధి)

తెలంగాణ లో తొలి భూ పోరాటానికి నాంది పలికి, అణగారిన వర్గాల ఆత్మ గౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీక గా నిలిచిన చాకలి ఐలమ్మ పోరాట పటిమను మరువలేమని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు. నల్గొండ జిల్లా చిట్యాల పట్టణం కేంద్రంలోని మహనీయుల విగ్రహాల సెంటర్ లో బుధవారం సిపిఎం, రజక వృత్తిదారుల సంఘాల ఆధ్వర్యంలో వేర్వేరుగా జరిగిన ఐలమ్మ వర్ధంతి సభలకు వారు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. నాడు జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నేడు కొంతమంది మతోన్మాదులు మతం రంగు పూయడాన్ని వ్యతిరేకించాలని కోరారు. అనంతరం చిట్యాల మండలంలోని ఉరుమడ్ల, తాళ్ల వెల్లంల గ్రామాలలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు పామనగుల అచ్చలు, ఐతరాజు నర్సింహా, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, శీలా రాజయ్య, కాంగ్రెస్ నాయకులు పల్లపు బుద్దుడు, కోనేటి యాదయ్య, చెరుకు సైదులు, సిపిఎం నాయకులు గుడిసె లక్ష్మి నారాయణ, జిట్ట స్వామి, మాదరగోని వెంకన్న, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు యాదయ్య, అక్కెనపల్లి నాగయ్య, రుద్రారపు పెద్దులు, పాలమాకుల అర్జున్, బాతరాజు గోపాల్,నలపరాజు శేఖర్, రాములు, మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు పార్వతమ్మ, సత్తెమ్మ, కెవిపియస్ జిల్లా కమిటీ సభ్యులు బొడ్డు బాబురావు, గాదె ఎల్లేష్, చిర్రబోయిన గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# వీరనారీ విప్లవ కెరటం చిట్యాల ఐలమ్మకు విప్లవ జోహార్లు

## - సీపీఎం జిల్లా కమిటీ మెంబర్ మద్దెపురం రాజు

గుండాల సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి):

వీరనారీ చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి సంధర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా మద్దెపురం రాజు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన దొరలు భూస్వాముల సామాజిక పీడనకు వ్యతిరేకంగా సాగిన మహత్తర సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర కీలకమైనదని అన్నారు.అణిచివేతను ప్రశ్నించకుంటే జీవితాల్లో మార్పు ఉండదని ఆత్మ గౌరవంతో బతకాలంటే పోరాటమే శరణ్యమని ఐలమ్మ జీవితం నేర్పిన పాఠం అన్నారు.వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం అంటే కమ్యూనిస్టు త్యాగాల చరిత్ర అని,లక్షలాది మంది ప్రజల జీవితాల్లో వెలుగు నింపిన కమ్యూనిస్టుల చరిత్ర చెరిపేస్తే చెరగదన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు యండి. ఖలీల్ పాల్గొన్నారు.



# తెలంగాణ ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య చేతుల మీదుగా దళిత వీర అవార్డు అందజేత -చింత లక్ష్మణ్

నార్కట్ పల్లి, సెప్టెంబర్10 ( ప్రజా జ్యోతి ):



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరులో సిపిఎం పార్టీ ఆఫీస్ జరిగిన చుండూరు దళిత వీరుడు కొమ్మర్ల అనిల్ కుమార్ 34వ వర్ధంతి సందర్భంగా పల్లవి వీరుల మహోత్సవం లో భాగంగా రాష్ట్ర సదస్సు దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో రాష్ట్ర శాసన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని దళిత బహుజనటువంటి జాతీయ అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్ అధ్యక్షత వహించగా జాతీయ ప్రధాన కార్యదర్శి మేళం భాగ్య రావు మరియు జాతీయ కార్యదర్శి పి శంకర్ సమన్వయకర్తలుగా వ్యవహరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ మరియు తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ భావజాలం సామాజిక బాధ్యతతో దళిత బహుజన వర్గాల కోసం పనిచేస్తున్న పలువురికి దళిత వీర అవార్డులను ప్రధానం చేయగా నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండలం తొండలవాయి గ్రామానికి చెందిన చింత లక్ష్మణ్ కు గత 20 సంవత్సరాలుగా అంబేద్కర్ భావజాలంతో దళిత బహుజనుల కోసం చేస్తున్న కృషిని గుర్తించి దళిత వీర్ అవార్డును మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గారు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ నెంబర్ జిల్లా శంకర్, రాంబాబు నాయక్ వివిధ జిల్లాల ప్రతినిధులు హాజరయ్యారు.

# మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా తుమ్మల మమత ఎన్నిక

తుర్కపల్లి మండలం , సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)



తుర్కపల్లి మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా తుమ్మల మమత తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షురాలుగా జూపల్లి స్వప్న గణేష్ ఎన్నికైనారు. బుధవారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఎన్నిక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధానావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు భూక్య రాజారాం నాయక్ పాల్గొన్నారు

# మండల ఫైనల్ ఓటర్ జాబితా విడుదల చేసిన ఎంపీడీవో

తుర్కపల్లి మండలం,సెప్టెంబర్10 (ప్రజా జ్యోతి)

జడ్పిటిసి ,ఎంపీటీసీల ఎలక్షన్లో 2025 కు సంబంధించి తుర్కపల్లి మండలంలోని ఎన్నికల నిర్వహణకై ఫైనల్ ఓటర్ జాబితాను ఎంపీడీవో లెంకల గీతారెడ్డి బుధవారం విడుదల చేశారు. మండల పరిషత్ కార్యాలయం నందు ఆమె మాట్లాడుతూ 55 పోలింగ్ స్టేషన్లో 27,977 ఓటర్లు ఉన్నారని, అందులో పురుషులు 13,846,మహిళలు 14,131 మంది ఉన్నారని, తుర్కపల్లి మండలంలోని 33 గ్రామపంచాయతీల్లో కూడా ఫైనల్ ఓటర్ లిస్ట్ విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ దంతూరి వెంకటేశ్వర్లు, సూపరింటెంట్ జె. వినోద్ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు జహంగీర్, సంతోష్, కార్యాలయ సిబ్బంది ఇమ్రాన్, ప్రసన్న పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కుంభం ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

**భువనగిరి,సెప్టెంబర్ 10**

(ప్రజాజ్యోతి)తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు,వీరనారి చాకలి ఐలమ్మ,పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరిం చుకుని.ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం,ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం, జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివి అని అన్నారు.తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత,సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని కొనియాడారు.చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని



పిలుపునిచ్చారు. ఆమె ధీర చరిత్ర ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్వర్లు,డీసీసీ ప్రధాన కార్యదర్శి చల్లగురుగుల రఘుబాబు,షాదీ ఖానా చైర్మన్ ఏజాస్ తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డీసీసీ ప్రధాన కార్యదర్శి మజహర్

**భువనగిరి,సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి)**



యాదాద్రి భువనగిరి,జిల్లా ప్రముఖ రియల్,స్టేట్ వ్యాపారి ఎడ్ల వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా శాలువాతో సత్కరించి,స్వీట్ అందజేసి శుభాకాంక్షలు తెలిపిన డీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల, కొరకు,తపించే నాయకులు అన్న అంటే నేనున్నానని ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడు,కల్మషం లేని వ్యక్తి ఎడ్ల వెంకట్ రెడ్డి అని అన్నారు.ఎల్లప్పుడు సహాయం చేసే మంచి గుణం కలిగిన వ్యక్తి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో సదా వర్ధిల్లాలని ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా ఆకాంక్షించారు.ఈ జన్మదిన వేడుకల్లో ముజాహిద్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సనా కాలేజీలో ఘనంగా ఓరియంటేషన్ డే వేడుకలు

## సాంకేతికను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

కోదాడ టౌన్, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణంలోని సనా ఇంజనీరింగ్ కళాశాలలో ఓరియంటేషన్ డే వేడుకలు బుధవారం కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఇంజనీరింగ్ చదివే కొత్త విద్యార్థులకు స్వాగతోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి




కళాశాల డైరెక్టర్లు నవమన్, కృష్ణారావులు మాట్లాడుతూ కళాశాల స్థాయినించే విద్యార్థులు భవిష్యత్తు ప్రణాళికను నిర్దేశించుకోవాలని అన్నారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని చదువులో రాణించాలని సమయాన్ని వృధా చేసుకోకుండా కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కోదాడ సనా కాలేజీలో ఎటువంటి లాభా పేక్ష లేకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగ ప్రసాద్, హెచ్ ఓ డి నాగేందర్, వయసు ప్రిన్సిపాల్ అష్మి, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# అర్హత లేకుండా వైద్య సేవలు అందిస్తే కఠిన చర్యలు

**ఆరోగ్య శాఖ ఉప వైద్యాధికారిణి డాక్టర్ మనోహరి**

**వెలుగుపల్లి లో సంజీవిని మెడికల్ జనరల్ స్టోర్ ను సీజ్ చేసిన వైద్య శాఖ అధికారులు**

**తుంగతుర్తి, సెప్టెంబర్ 10,(ప్రజా జ్యోతి):**

ఎవరైనా అర్హత, అనుమతులు లేకుండా వైద్య సేవలు అందిస్తే వారి మీద కఠిన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉప వైద్యాధికారి డాక్టర్ మనోహరి, డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. మండల పరిధిలోని




వెలుగుపల్లి గ్రామంలో అనుమతులు లేకుండా నడుస్తున్న శ్రీ సంజీవని మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ స్టోర్ పై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక బృందం బుధవారం ఆకస్మిక తనిఖీలు జరిపింది. ఈ మేరకు వారి తనిఖీల్లో నిర్వాహకుడు సంపత్ కుమార్ ఎటువంటి రిజిస్ట్రేషన్ అర్హత అనుమతులు లేకుండా రోగులకు ఇంజక్షన్లు గ్లూకోజు లు అందిస్తున్నట్లు తెలిపారు. అర్హత లేకుండా వైద్యం చేస్తున్నాడని ఫిర్యాదులు అందడంతో క్లినిక్ సంబంధించిన రిజిస్టర్ లను రెఫరెన్స్ స్లిప్పులను స్వాధీనం చేసుకొని క్లినిక్ ను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం డాక్టర్ నాజియా, డాక్టర్ ఆశ్రిత, డాక్టర్ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది ... సిఐ రామకృష్ణారెడ్డి.

**నడిగూడెం,సెప్టెంబర్ 10, ప్రజా జ్యోతి:**

షి టీమ్స్ ద్వారా మహిళలు రక్షణకు ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని, మహిళలు రక్షణే ప్రభుత్వ ధ్యేయమని మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి తెలిపారు.బుధవారం నడిగూడెం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో




భాగంగా విద్యార్థులకు షీ టీమ్స్ చేపడుతున్న కార్యకలాపాలపై, సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అన్నారు. కార్యక్రమంలో నడిగూడెం ఎస్ఐ జి అజయ్ కుమార్, కోదాడ సబ్ డివిజన్ షీ టీం ఎస్ఐ వి. మల్లేష్, ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, పోలీస్ సిబ్బంది, షీ టీం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలుగా బయ్యారపు శ్రీదేవి

**హుజూర్ నగర్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)**

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా హుజూర్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ బోధిస్తున్న బయ్యారపు శ్రీదేవి ఎంపికయ్యారు. బుధవారం సూర్యాపేట జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో



జరిగిన ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్, డీఈవో అశోక్ చేతుల మీదుగా ఆమె అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు ఇంగ్లీష్ పట్ల అభిరుచిని పెంచుతూ వారి సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని,వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసినందుకు దక్కిన గౌరవంగా భావిస్తారని తెలిపారు.

# ఆర్థిక సహాయం అందజేసిన యువనాయకుడు వస్తుపుల సాయి కిరణ్

**భువనగిరి,సెప్టెంబర్ 10**

(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణం లోని,అర్బన్ కాలనీ 15వ,వార్డులో బొజ్జ పద్మమ్మ ! గత కొన్ని,రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు.విషయం తెలిసిన కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు వస్తుపుల సాయి కిరణ్,వారి మృత దేహానికి పూల మాల వేసి వారి కుటుంబానికి 5000/- ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు. ఏ సమస్య ఉన్న తనను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాల ప్రజల కోసం చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

### మట్టి మనుషుల కన్వీనర్ పాండు రంగారావు

### దాసి సుదర్శన్ చిత్రకళ నిలయంలో ఐలమ్మకు ఘన నివాళులు

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి**



తెలంగాణ తెగువకు చిరునామాగా నిలిచిన వీర వనిత చాకలి ఐలమ్మ,మహిళా లోకానికి స్ఫూర్థి ప్రధాత అన్ని వర్గాల ప్రజలకు ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచింది, అని బుధవారము తెలంగాణ మట్టి మనుషుల వేదిక కన్వీనర్ వేనేపల్లి పాండురంగా రావు అన్నారు, నాగార్జునసాగర్ హిల్ హిల్ కాలనీలో దాసి సుదర్శన్ స్మారక చిత్రకళ నిలయంలో చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు,ఈ సందర్భంగా కన్వీనర్ పాండురంగారావు మాట్లాడుతూ తెలంగాణ పోరాట యోధురాలు వీరనారి ఐలమ్మకు నివాళులర్పిస్తూ ఆమె పోరాట స్ఫూర్తిని కుల సంఘాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాల తో పాటు సమాజంలోని ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు పోరాడాలని కోరారు.ఈ సందర్భంగా తెలంగాణ కవి కాళోజీ నారాయణరావు జయంతి ని పురస్కరించుకుని,ఆయనకు సుదర్శన్ స్మారక వేదిక ట్రస్ట్ చైర్మన్ మోహన్ రాజు నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో స్వతంత్ర బాబు,కస్తూరి ప్రభాకర్ కిరణ్మయి కొండల్ రెడ్డి,నాగమణి,బాలేశ్వర్.మున్నా భాయి పాల్గొని అయిలమ్మకు కాళోజికి నివాళులర్పించి వారి పోరాట స్ఫూర్తిగా కొనసాగిస్తామని అన్నారు.

# ఉపాధ్యాయులు నిబద్ధతతో విద్యాభివృద్ధికి కృషి చేయాలి:ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**వలిగొండ సెప్టెంబర్ 10(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

ఉపాధ్యాయులు నిబద్ధతతో విద్యాభివృద్ధికి, విద్యార్థుల ప్రత్యేక అభివృద్ధికి కృషిచేయాలని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఉపాద్యాయుడు విద్యాభివృద్ధికి కృషి చేసి విద్యార్థులను ఉత్తమంగా భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు.హైదరాబాద్ కు చెందిన కీర్తి శేషులు గుర్రం కళావతి జ్ఞాపకార్థం వారి కుమారుడు పంచాయతీ రాజ్ డిప్యూటీ ఎక్క్యూటివ్ ఇంజనీర్ గుర్రం ఇంద్రసేనా రెడ్డి సౌజన్యంతో ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జలంధర్ రెడ్డి, ఎంఈఓ భాస్కర్, మాజీ ఎంపిపి నూతి రమేష్, మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అండర్ 14 విభాగం లో ఖో ఖో లో ఎంపికైన బచ్పన్ పాటశాల విద్యార్థులు

**భువనగిరి,సెప్టెంబర్ 10**



(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణంలోని,జూనియర్ కాలేజీ గ్రౌండ్ మంగళవారం నాడు అండర్-14 విభాగం మండల స్థాయిలో ఎస్ జి ఎఫ్ అధ్వర్యంలో ఖో ఖో సెలక్షన్స్ జరిగాయి,ఈ సెలక్షన్స్ లో బచ్పన్,పాఠశాల నుండి పాల్గొన్న,విద్యార్థులలో ఏడవ తరగతి విద్యారులైన దిక్షిత, శివాణి, షిఫాహరీమ్ మరియు డి.కుశాల్ లు జిల్లా స్థాయి పోటీలకు,ఎంపిక అయ్యారు.ఈ సందర్బంగా ప్రెసిడెన్సీ పాటశాలల చైర్మన్ తీగల,జయలక్ష్మి విద్యార్థులకు మెమొంటోలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా,స్పోర్ట్స్ లో ఇంతటి ప్రతిభ కనబర్చడానికి కారణమైన,ప్రిన్సిపాల్ పీ ఈటి హరికృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షునికి సన్మానం

**రామన్నపేట,సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి**

రామన్నపేట బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నాడు హైదరాబాదులో రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావును నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి నకిరేకంటి మొగులయ్య ఆధ్వర్యంలో కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం నకిరేకల్ నియోజకవర్గ సమస్యలపై చర్చించారు. ఇటీవల భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వేముల అశోక్, తూళ్ళ వీరేందర్ గౌడ్ ను రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్ ను రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన రవికుమార్ ను మండల నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల వెంకన్న, చంద్రశేఖర్ రెడ్డి, తాటిపాముల శివకృష్ణ, ప్రభాకర్, శంకర్, సాయన్న, వెంకటేష్, మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి, జంగిలి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి)**



మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి ఉత్తమ ఉపాద్యాయుల ఘన సన్మాన కార్యక్రమనికి ఎంపీడీఓ ఆర్. బాస్కర్, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, మండల సుపెరిడెంట్ సత్య నారాయణ రెడ్డి హాజరై మండల ఉత్తమ ఉపాద్యాయులు అయిన 18 మంది ఉపాధ్యాయులకు అవార్డులను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ప్రభాకర్ మాట్లాడుతూ ఉపాద్యాయులు విద్యార్థులతో పూర్తిగా మమేకమై తల్లిదండ్రులను మరిపించేలా ప్రెరణగా బోధన చేయాలని అప్పుడే విద్యార్థులు విద్యను హక్కుగా భావించి ఉన్నతమైన స్తానం పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిపల్ రెడ్డి,రాజారెడ్డి, నాగేందర్ రెడ్డి, శ్రీధర్, లక్ష్మారెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# దొరల గడిలను కూల్చిన వీరనారి ఐలమ్మ

**వలిగొండ సెప్టెంబర్ 10(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా అమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఎల్లంకి మహేష్ సిపిఐ మండల సహాయ కార్యదర్శి , సల్వాదిరి రవీందర్ పట్టణ కార్యదర్శి సంయుక్తంగా మాట్లాడుతూ నైజాం సర్కారు అండతో రెచ్చిపోయిన భూస్వాముల,దొరల,దేశ్ ముఖ్ ల ,రాజకర్ల, పటేల్, పట్వారీల, పెత్తనాన్ని, దౌర్జన్యాలను, అరాచకాలను ఎదిరించి. కాల్మొక్త బాంచన్ దొర అన్న చెతులే బందూకూలు చెతా బట్టి భూస్వాముల, దొరల, దేశ్ ముఖ్ ల రాజకర్ల,పటేల్ పట్వారీల, గుండెల్లో రైలు పరుగెత్తించిన వీరనారి చాకలి ఐలమ్మ. కమ్యూనిస్టు పార్టీ యోధురాలు,కుల, మతాలకు అతీతంగా మట్టి మనుషులు పోరాడి విజయం సాధించిన. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి.మతం రంగు పూస్తున్న నైజాం వారసులైన నేటి మతోన్మాదులకు వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో బుద్ధి చెప్పుదాం.చాకలి ఐలమ్మ పోరాట వారసత్వాన్ని మతవాదుల నుంచి కాపాడుకుందాం.భవిష్యత్ తరానికి చరిత్రను అందిందాం అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సమితి సభ్యులు పోలపాక యాదయ్య , బోడిగే సుదర్శన్, సుద్దాల సాయికుమార్, మారోజు నరసింహ చారి, గుండె గాని నాగరాజు, కనకబోయిన ఆంజనేయులు, అర్జున్,చిలకమర్రి నర్సమ్మ, పాండల నరసమ్మ, జోర్కు యాదమ్మ, పాక ఐలమ్మ, యాట భూదేవమ్మ, వీరుడు లక్ష్మమ్మ, జోగుల ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు



# రఘునాధపాలెం లో కాంగ్రెస్ ఇరువర్గాల బాహాబాహి

సబ్ సెంటర్ నిర్మాణంపై గ్రామసభ ఏర్పాటు

గత కొన్ని నెలలుగా రెండు వర్గాలుగా విడిపోయిన కాంగ్రెస్ పార్టీ

అభివృద్ధికి దూరంలో రఘునాధపాలెం

పంచాయతీ కార్యదర్శి ఆలసత్వం వల్ల కాంగ్రెస్ వర్గాల బహబాహి

**మఠంపల్లి సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి**

మఠంపల్లి మండలం రఘునాధపాలెం గ్రామంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో గ్రామంలో సబ్ సెంటర్ నిర్మాణానికి నిధులు మంజూరు కాగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొబ్బ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో హాస్టల్ కి కేటాయించిన స్థలంలో సబ్ సెంటర్ నిర్మాణానికి స్థానిక కొంతమంది కాంగ్రెస్ నాయకులతో శంకుస్థాపన చేయడం జరిగింది.కాగా సబ్ సెంటర్ నిర్మాణం బిఆర్ఎస్ పార్టీకి చెందిన వ్యక్తికి అగ్రిమెంట్ కావడంతో కాంగ్రెస్ లో గత కొద్ది కాలంగా ఉన్నా అసమ్మతి బహిర్గతమైనది.ఈ క్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కొంతమంది నాయకులతో కలిసి భూమి పూజ నిర్వహించగా మాకు తెలియకుండా భూమి పూజ ఎలా నిర్వహిస్తామని సహకార సంఘం చైర్మన్ జవ్వాజి రామచంద్రయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ నాగుల్ మీరా అసంతృప్తి వ్యక్తం చేశారు.గ్రామ సభకు హాజరైన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు హాస్టల్ కు కేటాయించిన స్థలంలో గ్రామపంచాయతీ నిర్వహించాలని సబ్ సెంటర్ నిర్మాణానికి వేరేచోట స్థలాన్ని ఏర్పాటు చేయాలంటూ డిమాండ్ చేయడంతో ఇరువర్గాల మధ్య గంట సేపు వాదోపవాదలు చేసు కోవడంతో అక్కడ ఘర్షణ పరిస్థితి నెలకొంది దీనితో గ్రామ సభకు హాజరైన పత్రికా ప్రతినిధులు హుజూర్నగర్ సిఐ చరమంద రాజుకు, మఠంపల్లి ఎస్సై పి బాబుకు సమాచారం ఇవ్వడంతో హుటా హుటిన రఘునాథపాలెం చేరుకున్న పోలీసులు ఇరువర్గాలను గ్రామపంచాయతీ నుండి బయటికి పంపించడం జరిగింది.ఒక వర్గం అదే స్థలంలో సబ్ సెంటర్ నిర్మాణం చేయాలని గ్రామపంచాయతీకి కూడా స్థలం ఉన్న ఉన్నదని కావాలని



వివాదాలు సృష్టిస్తున్నారని ఆరోపించటంతో మరొక వర్గం అర్విస్తలం పూర్తిగా గ్రామపంచాయతీ నిర్మాణానికి కేటాయించాలని మరోచోట సబ్ సెంటర్ నిర్మాణానికి చాలా సేకరణ చేద్దామని అంటున్నారు.కాగా ఏది ఎలా ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని మండలంలో రఘునాధ పాలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎంపిక చేయడం జరిగిందని కానీ ఇప్పటివరకు గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, వివిధ రకాల పెన్షన్లు ఇప్పటివరకు అర్హులకు అందకపోవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకుల తీరుపై తీవ్ర విమర్శలు వెలుగుతున్నాయి ఇప్పటికైనా మంత్రి ఉత్తమ్ ప్రత్యేక దృష్టి సారించి పార్టీని గాడిలో పెట్టాలని లేకుంటే మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభావం తప్పదని కాంగ్రెస్ పార్టీకి చెందిన అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# పక్క భవనలకు ఏర్పాటుకు "రహదారి బంగ్లా" ఆతిథ్యం....

- ఇక్కడ సమీకృత ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు సరిపడా ప్రభుత్వ స్థలం.....
- మండల ప్రజలకు మరింత సౌకర్యవంతం.....
- గతంలో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.....

**నాగారం సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి.**

ప్రజలకు మరింతగా సుస్థిరమైన సేవలను అందించే లక్ష్యంగా గత ప్రభుత్వం నూతన మండలాలను ఏర్పాటు చేసింది. అందులో భాగంగా నాగారం మండలం కూడా 2016 సంవత్సరంలో విజయదశమి రోజున ఏర్పాటు చేయడం జరిగింది. అప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా కొత్త భవనాలు లేకుండానే తాత్కాలికంగా గ్రామాల్లో ఉన్న అద్దె భవనాల్లోనే ప్రభుత్వ సామాగ్రిని తరలించి పాలన చేయడం జరిగింది. మండలం ఏర్పడి దాదాపు తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న కొత్త భవనాలు ఏర్పాటు చేయకపోవ డంతో నాగారం మండల ప్రజలు మరియు వారికి సేవలు అందించే ప్రభుత్వ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**పక్కా భవనాలకు నిధులు మంజూరు......**

మండలంలో పక్క భవనాలు లేక అటు ప్రజలు, ఇటు ప్రభుత్వ అధికారులు పడుతున్న ఇబ్బందులను స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు గ్రహించి సీఎం దృష్టికి తీసుకెళ్లాడంతో వారు ఈ ఏడాది జులైలో తిరుమలగిరిలో జరిగిన రేషన్ కార్డుల పంపిణీ బహిరంగ సభలో స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా ఎమ్మార్వో, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్ ల నిర్మాణాలకు 11.25 కోట్లు కేటాయించడంతో ఇక్కడి మండల ప్రజలు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇదంతా జరిగి కూడా మూడు నెలలు గడుస్తున్నా ఇంకా స్థల పరిశీలన కూడా జరగకపోవడంతో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**నాగారం బంగ్లాలో నిర్మాణాలు......?**

పక్కాభవనాల ఏర్పాటుకు నిధులు మంజూరు అయినప్పటికీ స్థల పరిశీలన లో అధికారులు తర్జన బర్జనలు పడుతున్నారు. ఒకప్పటి నాగారం గ్రామం నుంచి ప్రస్తుతం విడిపోయి సూర్యాపేట - జనగామ రహదారి ఆనుకొని ఉన్న నాగారం బంగ్లా అతిథి గృహం కు సంబంధించిన దాదాపు రెండున్నర ఎకరాలు ఖాళీ స్థలం ఉంది. ఈ ప్రదేశంలో గతంలో మండల చుట్టూ ప్రజలతోపాటు తిరుమలగిరి, జాజిరెడ్డిగూడెం, తుంగతుర్తి మండలాలకు సంబంధించిన ప్రజలు ఈ రహదారి బంగ్లా ఆతిథ్య గృహం లో విశ్రాంతి తీసుకోవడంతో పాటు దీనికి ఎదురుగానే సిండికేట్ బ్యాంకు, అంగడి, తపాలా, బిఎస్ఎన్ఎల్ ఎక్స్చేంజి వంటి కార్యకలాపాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేవారు. దీనితో ఇక్కడ మండల ప్రభుత్వ కార్యాలయాలు నిర్మిస్తే ఇక్కడి ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**రహదారి బంగ్లా స్థలాన్ని పరిశీలించిన మంత్రి వెంకట్ రెడ్డి.....**

సూర్యాపేట - జనగామ రహదారి వెంట ఉన్న రహదారి బంగ్లా ఆతిథ్య గృహాన్ని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ఈ రహదారి గుండా వెళుతూ కాసేపు అలా ఆగి శిథిలావస్థలో ఉన్న రహదారి బంగ్లా ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగ్లాకు పూర్వ వైభవం తీసుకువచ్చి ఇక్కడ ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు సహకరిస్తామన్నారు.



**రహదారి బంగ్లా లోనే నిర్మాణాలు చేపట్టాలి.....**

**గంట మహేందర్, వర్ధమానుకోట.**





కొత్త ప్రభుత్వ కార్యాలయాలను నాగారం రహదారి బంగ్లాలో ఏర్పాటు చేయాలి. ఇక్కడ ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు తగినంత స్థలం ఉన్నది. మరియు రోడ్డు వెంట ఉండడంతో అన్ని గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటుంది. ప్రజా ప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు గారు చొరవ తీసుకొని ప్రభుత్వ కార్యాలయాలను నాగారం రహదారి బంగ్లాలో ఏర్పాటు చెయ్యాలి.

**అదనపు ఛార్జీలతో ఆర్థికంగా నష్టపోతున్నాం......**

**పేరబోయిన బిక్షం, పేర బోయిన గూడెం గ్రామస్తుడు.**

మాది స్వగ్రామం పేరబోయిన గూడెం మా ఊరు నుంచి నాగారం బంగ్లా ఎక్స్ రోడ్ వరకు రాను పోను 80 రూపాయల దాకా ఆటో చార్జీలు చెల్లిస్తున్నాము. మరియు నాగారం ఎక్స్ రోడ్ నుంచి నాగారం ఊళ్లో ఉన్న ఎంపీడీవో, పోస్ట్ ఆఫీస్ లకు వెళ్లాలి అంటే మరో అదనంగా 40 రూపాయలు ఆటో కిరాయిలు చెల్లించవలసి వస్తుంది. దీంతో మాకు చార్జీలు అదనపు భారం అవుతున్నాయి. కావున ప్రభుత్వ కార్యాలయాలను ప్రజలకు సౌకర్యంగా ఉండే రహదారి బంగ్లా లోనే నిర్మించాలి.

# ఇంద్రియాలలో 20 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి)

మండలంలోని ఇంద్రియాల గ్రామంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మల్లన్న గుడి ఆవరణలో 20 లక్షలతో సిసి రోడ్డు పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాకం మల్లేష్ యాదవ్ చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పానుగంటి లింగస్వామి,మాజీ సర్పంచ్ టింగిల్ కార్ వెంకటేష్, మండల పార్టీ ఉపాధ్యక్షులు చింతల శ్రీశైలం, బద్దం నర్సింహా, బద్దం రాజేశ్వర్, బీమగోని రాజారామ్ పెద్దిరెడ్డి యాదగిరి, గుగులోత్ శ్రీహరి, మల్లెపల్లి సురేందర్ రెడ్డి, దిరావత్ పరమేష్,తనపల్లి శ్రీనివాస్, బంధారపు శివ,యాదవ సంగం సభ్యులు పవిరాల శంకరయ్య, రాజమల్లు,బిక్షపతి, శ్రీశైలం,దయాకర్, పట్నం నరేష్ , కన్నెముని రాజు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ కు నివాళులర్పించిన బిజెపి నాయకులు

నల్గొండ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భంగా నల్గొండ పట్టణంలోని వారి విగ్రహానికి నివాళులు అర్పించిన బిజెపి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు ఈ గోలి మధుసూదన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పకీరు



మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కంచర్ల విద్యాసాగర్ రెడ్డి బిజెపి పట్టణ అధ్యక్షులు గడ్డం మహేష్ , బిజెపి నల్లగొండ మండల అధ్యక్షులు బోగరి అనిల్ కుమార్,బీజేవై ఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ పాపి రెడ్డి, అక్కనపల్లి బలరాం చర్లపల్లి గణేష్ వట్టికోటి దుర్గ బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు చింతల శివరామకృష్ణ ,దాసరి కృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించాలి

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ధర్నా

మఠంపల్లి సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి



సిపిఎం పార్టీ మఠంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజాల సమస్యలపై తహసీల్దార్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించటం జరిగింది అనంతరం తహసీల్దార్ మంగ రాథోడ్ కి వినతి పత్రం ఇవ్వటం జరిగినది.సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్ మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్ మాట్లాడుతూ మఠంపల్లి మండలంలో పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని 540 సర్వే నెంబర్ లాగిన్ ఇవ్వాలని కృష్ణ తండా నుండి సుల్తాన్ పురం తండా వరకు బిటి రోడ్డు వేయాలి అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూం ఇల్లు పంపిణీ చేయాలని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, వృద్ధాప్య,వితంతు, వికలాంగుల పెన్షన్లు దరఖాస్తు పెట్టుకున్న వారికి అందించాలని,యూరియా కొరతను నివారించి,రైతులకు సరిపడా యూరియా అందించాలని రైతులకు రెండు లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలిని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎస్ జగన్ మోహన్ రెడ్డి,మండల కమిటీ సభ్యులు నున్న గోపుల లక్ష్మమ్మ,కె వెంకట్ రెడ్డి, కంటుకోటయ్య, బి నరసింహ, ఆర్ వినోద్,ఎం లక్ష్మణ్, ఆర్ మోహన్,వెంకన్న, బి నాగు, బి బోడక, ఎం యాంకు, ఏం శీను,బి నరసింహ, బి భక్ష, బి తుల్జా, భూక్య కేశ్య, మాలోతులలిత, చీనా,పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, గంజాయి, మాధకద్రవ్యాలను నివారించాలి

వలిగొండ సెప్టెంబర్10(ప్రజాజ్యోతి ప్రతినిధి)




ప్రభుత్వం డ్రగ్స్, గంజాయి, మాదక ద్రవ్యాలను నివారించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని బిఆర్ అంబెద్కర్ విగ్రహం వద్ద ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలించాలని, డ్రగ్స్ దందా చేసే వారిని కఠినంగా శిక్షించాలని నిరసన చేసి ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం డ్రగ్స్ దందా చాప కింద నీరులా ప్రవహిస్తుందని, ఇటీవల చర్లపెల్లి ఇండస్ట్రీలో కోట్ల రూపాయల డ్రగ్స్ పాట్టబడ్డాయని, అన్ని ఇండస్ట్రీలలో అధికారులు తనిఖీలు చేపట్టాలని, డ్రగ్స్ తయారు చేస్తున్న ముఠాపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మారోజు నర్సింహా చారి, సుద్దాల సాయికుమార్, గుండెగాని నాగరాజు, సాయి, రేవంత్, పోలేపాక యాదయ్య, సాల్వాద్రి రవీందర్, బోడిగా సుదర్శన్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# జీవితం అమూల్యం ఒక్క క్షణం ఆలోచించండి

## ఆత్మహత్యలు సమస్యకు పరిష్కారం కావు

## ఒత్తిడికి లొంగొద్దు ఆత్మవిశ్వాసమే ఆయుధం

## జీవిత పోరాటంలో సాహసం గెలుస్తుంది

## మహిళల భద్రతకు అగ్రగామి షీ టీం

## సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగేశ్వరరావు

నాగారం సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి.



జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు పోలీస్ ప్రజా భరోసా, ఆత్మహత్యల నివారణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా స్థానిక పోలీసులు వర్ధమానుకోట గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల నందు బాలికలకు రక్షణ చట్టాలు, మహిళా భద్రత, ఉన్నత లక్ష్యాలను సాధించడం, వత్తిడి అధిగమించడం, ఆత్మహత్యల దోరణి వీడడం మొదలగు అంశాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలకు వారి వ్యక్తిగతం పట్ల మనోధైర్యన్ని నింపారు. కాన్ఫిడెంట్ బిల్డింగ్, మంచి అలవాట్ల పట్ల అవగాహన కల్పించారు. అసాధారణ పరిస్థితుల్లో బాలికలకు, మహిళలకు వ్యక్తిగత మానసిక ధైర్యం చాలా విలువైనవి అని అన్నారు. వేధింపులపై ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని డయల్ 100 పిర్యాదు చేయాలని కోరారు. బాలికల మహిళల రక్షణలో నిరంతరంగా పని చేస్తున్నామని తెలిపారు. ధైర్యం కోల్పోయి ఆత్మహత్యలు లాంటి తప్పులు చేయవద్దు అని కోరారు. దృష్టి మరలకుండా దృఢ సంకల్పంతో లక్ష్యం వైపు కృషి కృషి చేయాలని, క్రమశిక్షణతో చదువుకోవాలి అన్నారు. సమస్యలకు కుంగిపోకుండా దృడ సంకల్పంతో లక్ష్యాలను సాధించడానికి ముందుకుసాగాలని సూచించారు. ఉన్నత స్థానం సాధించాలని అన్నారు. ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టా లాంటి సోషల్ మీడియాలో బాలికలు వ్యక్తిగత సమాచారం ఫోటోలు పెట్టడం వల్ల సమస్యలు ఎదురవుతాయని వీటిని పరిచయస్తులో, అపరిచితులో మార్ఫింగ్ చేసి వేధింపులకు పాల్పడతారని తెలిపారు.

మహిళలు బాలికల రక్షణలో జిల్లా షీ టీమ్స్ పటిష్టంగా పనిచేస్తున్నాయని ఎవరైనా వేధింపులకు పాల్పడితే ధైర్యంగా ఫిర్యాదు చేయాలని చీటింగ్ ఎస్ఐ నీలిమ తెలిపారు. ఫిర్యాదు చేయడానికి 8712686056 కి ఫిర్యాదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం. ఐలయ్య, జిల్లా షీ టీమ్స్ మహిళ ఎస్సై నీలిమ, పోలీస్ స్టేషన్ సిబ్బంది, కస్తూర్బా పాఠశాల సిబ్బంది, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.



# మార్ట్ 9 సూపర్ మార్కెట్ లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

తనిఖీలు చేస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు





ఆలేరు, సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి):జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ ఎం. హనుమంతరావు ఆదేశాల మేరకు ఆలేరు పట్టణంలోని మార్ట్ 9 సూపర్ మార్కెట్ పై ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ ఎం. సుమన్ కళ్యాణ్, గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి బుధవారం సాయంత్రం తనిఖీలు నిర్వహించారు. సూపర్ మార్కెట్‌కు లైసెన్స్ లేకపోవడంతో పాటు విక్రయిస్తున్న ప్యాకింగ్ ఆహార పదార్థాలపై తయారీ తేదీ ( మ్యానుఫ్యాక్చరింగ్), గడువు తేదీ ( ఎక్స్పైరీ ), బ్యాచ్ నెంబర్, కంపెనీ పేరు, ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ గుర్తింపు లేకపోవడం గుర్తించిన అధికారులు వాటిని సీజ్ చేశారు. గడువు ముగిసిన టీ పొడి, చింతపండు వంటి హానికర ఆహార పదార్థాలను అక్కడికక్కడే ధ్వంసం చేశారు. నిర్వాహకులను హెచ్చరిస్తూ, ఇకపై విక్రయించే ప్రతి ఆహార పదార్థం తప్పనిసరిగా ఎఫ్ ఎస్ ఏ ఐ గుర్తింపు, తయారీ తేదీ, గడువు తేదీ, బ్యాచ్ నెంబర్ కలిగి ఉండాలని ఆదేశించారు. గడువు ముగిసిన పదార్థాలను తొలగించాలని సూచించారు. ప్రజలకు అందించే ఆహార పదార్థాలు నాణ్యమైనవి, శుద్ధమైనవిగా ఉండాలని సూచిస్తూ, ఎఫ్ ఎస్ ఏ ఐ యాక్ట్ 2006 ఉల్లంఘనకు సంబంధించి నిర్వాహకులకు నోటీసు, ఇంప్రూవ్మెంట్ నోటీసు జారీ చేశారు.

# కళ్ళు తెరవని కామాంధులు

షాబుల్లాపురం గ్రామంలో దారుణం

దళిత మైనర్ బాలిక పై అత్యాచారం

పోక్సో కేసు నమోదు చేసిన కనగల్ పోలీసులు

నల్గొండ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)

నల్లగొండ జిల్లా కనగల్ మండలం షాబుల్లాపురం గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. బుధవారం ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గణేష్ నిమజ్జన శోభాయాత్రను చూడడానికి వచ్చిన మైనర్ బాలికపై అదే గ్రామానికి చెందిన సుఖేందర్ కన్నేశాడు. తన ఫోన్ నెంబర్ చూపిస్తూ తనకి ఫోన్ చేయాలని సైగలు చేశాడు. దీంతో ఆ మైనర్ బాలిక నిరాకరించడంతో ఆ కామాంధుడు నోరును మూసి పక్కనే ఉన్న బాత్రూంలో తీసుకెళ్లి బలాత్కారం చేశాడు. వెంటనే బాలిక అరుపులు వేయడంతో తల్లిదండ్రులు బాలిక వద్దకు వెళ్లారు. అప్పటికే ఉన్మాదుడి వెంట వచ్చిన మన్నెం రాంబాబు, సోమ చందు స్నేహితులు బాలిక కుటుంబ సభ్యులపై దాడికి పాల్పడుతుండగా నిందితుడు సుఖేందర్ సంఘటన స్థలం నుంచి తప్పించుకున్నాడు. వెంటనే మైనర్ బాలిక కుటుంబ సభ్యులు మంగళవారం కనగల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్టు సమాచారం.



# ఇందిరమ్మ ఇండ్లు - పేదరికానికి ముగింపు

గుడిసెలకు ముగింపు గౌరవానికి ఆరంభం

ప్రజా పాలన ప్రతీక ఇందిరమ్మ ఇండ్లు

మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పంది శ్రీనివాస్

నాగారం సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి.



తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పాలనలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు నాయకత్వంలో సాగుతున్న ప్రజా పాలన, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కేవలం ఒక సంక్షేమ పథకం కాదు అది పేదల జీవన విధానంలో ఒక విప్లవాత్మక మార్పుకు నాంది అని మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పంది శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పసునూరు గ్రామంలో ఎస్సీ కాలనీలో పత్తేపురం సతీష్ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారునికి ముగ్గు పోసే కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండ్లు లేని నిరుపేదలు ఎన్నో దశాబ్దాలుగా ఎండలో ఎందుతూ, వానలో తడుస్తూ, అద్దె ఇళ్లల్లో ఉంటున్న సందర్భంలో పేదల కన్నీళ్లు తుడవడానికి ఉండటానికి పక్కా ఇల్లు నిర్మాణం కొరకు సొంత గడప పేదలకు ఉండాలని రంగురంగుల ముగ్గుతో పేదలు గర్వంగా జీవించే స్థాయికి చేరాలని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ పసునూరు గ్రామాల్లో మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి నాయకత్వంలో పేదలు కట్టుకున్న పక్కా ఇండ్లు, నాటి భావి భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన పక్కా ఇండ్లు, నేటి ప్రజాపాలన ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న నేటి ఇందిరమ్మ ఇండ్లు అని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు కేవలం కాంక్రీట్ గోడలు కాదు, సామాజిక భరోసా, పేదలకు ఇల్లు కల్పించడం అంటే పిల్లలకు చదువుకోవడానికి వెలుగునిచ్చినట్టే మహిళలకు ఆత్మవిశ్వాసం ఇచ్చినట్టే. పల్లెల్లో పేదలు ఇక పక్క ఇండ్లలో పండుగలు, సంబరాలు జరుపుకోవాలని పేదల జీవితంలో ఒక విప్లవాత్మక మార్పు రావాలని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అంటే మాట నిలబెట్టే ప్రభుత్వం, ప్రజాపాలన అంటే పేదల గుండెల్లో వెలుగులు నింపే పాలన అని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ పథకం పేదల జీవన విధానాన్ని పూర్తిగా మార్చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు నరాల పెద్ద నాగయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు మల్లెపాక రవీందర్, సోషల్ మీడియా పత్తేపురం రాఖీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లెపాక దుర్గయ్య, పత్తేపురం శోభన్ బాబు, సుధాకర్,బుచ్చిరాములు ,గోపి,సైదులు, సతీష్,గణేష్,మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బైకు దొంగలకు ఏడాది జైలు శిక్ష

హాలియా,సెప్టెంబర్10(ప్రజా జ్యోతి)

బైకు చోరీ చేసిన దొంగలకు ఏడాది జైలు శిక్ష పడింది.వివరాలు ఇలా ఉన్నాయి.2025 పాలనాడు జిల్లా మంజికల్ గ్రామానికి చెందిన దేవన బోయిన శ్రీను(32) వేముల నాగరాజు (32) హాలియా పోలీస్ స్టేషన్ పరిధిలో బాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నేతాపురం గ్రామానికి చెందిన ఫిర్యాదుదారు బైకును దొంగిలించినారు.కేసు నమోదు చేసిన హాలియా పోలీసులు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరపరిచినారు.కాగా కేసును విచారించి నిడమనూర్ జూనియర్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ టీ.స్వప్న నిందితులకు ఏడాది సాధారణ జైలు శిక్ష విధిస్తూ బుధవారం తీర్పు చెప్పారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపనులు వేగంగా చేంచాలి

వలిగొండ సెప్టెంబర్ 10(ప్రజాజ్యోతి ప్రతినిధి)

ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్ని వేగంగా చేయించాలని శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయం లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పెండింగ్లో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకొని త్వరలో పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాలలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొని రావాలి అని తెలిపారు. అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జలంధర్ రెడ్డి, తహశీల్దార్ దశరథ, డిప్యూటీ తహశీల్దార్ పల్లవి, ఎపిఓ కేదారీశ్వర్, వివిధ గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో 5కె రెడ్ రన్ మారథాన్

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎల్ గోపాల్ రెడ్డి

నల్గొండ సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి)

యూత్ ఫెస్ట్ 2025 లో భాగంగా జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీ కాలేజ్ లో అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎల్ గోపాల్ రెడ్డి ఆదేశానుసారం జిల్లా స్థాయి 5 కె రెడ్ రన్ మారథన్' కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు. ప్రొఫెసర్ నరసింహారావు ఎన్జీ కాలేజీ ప్రిన్సిపాల్ సముద్రాల ఉపేందర్ చేతుల మీదుగా జెండా ఊపి పరుగు పందెం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విజేతలకు మొదటి ద్వితీయ బహుమతులతో పాటు నెల 12న హైదరాబాద్లో నక్లెస్ రోడ్డు నందు జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపనట్లు ఆయన తెలిపారు. అనంతరం హెచ్ఐవి పై సమీ కృతి అవగాహన కార్యక్రమం నిర్వహించి విద్యార్థులు యువత బైక్ ర్యాలీ




నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిడి మల్లేశం, కోటయ్య కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు మరియు స్వచ్ఛంద సంస్థ, ఏ ఆర్ టి సురక్ష క్లినిక్ మరియు ఎయిడ్స్ నియంత్రణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.